క్లుప్తంగా

కొలువు సాధించిన యువకులకు సన్మానం



యువకులతో సర్పంచ్, గ్రామస్తులు

మామడ: మండలంలోని గాయిద్‌పల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఆర్మీలో ఉద్యోగాలు సాధించారు. ఈమేరకు మంగళవారం సర్పంచ్ రాందాస్, గ్రామస్తుల ఆధ్వర్యంలో వారిని శాలువాతో సన్మానించారు. గ్రామానికి చెందిన జాదవ్ ప్రసాద్, విస్తావత్ క్రాంతి, జాదవ్ తరుణ్ అగ్నివీర్‌లో ఉద్యోగాలు పొందడం అభినందనీయమని సర్పంచ్ అన్నారు.

విద్యుత్ కోతలతో ఇబ్బందులు

మామడ: వ్యవసాయానికి విద్యుత్ కోతలు విధిస్తుండటంతో పంటలకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నాయకుడు కాలగిరి మల్లిఖార్జున్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మొండిగుట్ట, తాండ్ర గ్రామాల్లో పర్యటించి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇప్పటికీ రుణమాఫీ హామీ నెరవేర్చలేదని విమర్శించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసమ్మె రాజు, అసెంబ్లీ కన్వీనర్ నాయుడు మురళీధర్, మండలాధ్యక్షుడు లింగారెడ్డి, రాములు, భీముడు, రాకేశ్, రవీందర్ పాల్గొన్నారు.

వైకుంఠధామం పరిశీలన

కుంటాల: మండల కేంద్రంలోని వైకుంఠధామాన్ని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. అన్ని సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం నర్సరీ పరిశీలించి మొక్కల రక్షణ చేపట్టాలని కోరారు. ఎంపీవో రహీం, ఏపీవో నవీన్, కార్యదర్శి రాజబాపు తదితరులున్నారు.

ఇళ్ల వద్ద చదివేలా చూడాలి

తానూరు: పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఇళ్ల వద్ద చదివేలా చూడాలని ప్రధానోపాధ్యాయుడు భూమన్నయాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల పోషకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు మాధవ్‌రావ్, సుదర్శన్, రమేశ్, గంగారాణి తదితరులు ఉన్నారు.

పశువైద్య శిబిరం

తానూరు: మండలంలోని బోరిగాం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పశువైద్యాధికారి గోపాల్ మహాజన్ పశుపోషణ, అందించాల్సిన గ్రాసంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం 70 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రకాంత్, సిబ్బంది శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కూలీలు ఉపాధి పనులకు వచ్చేలా చూడాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో సల్మాన్‌రాజు

లోకేశ్వరం: ఉపాధి పనులకు కూలీలు వచ్చేలా చూడాలని ఎంపీడీవో సల్మాన్‌రాజు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇంటి పన్నులు వందశాతం వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో జగనాథ్, ఈసీ అనిల్, టీఏలు, కార్యదర్శులు ఉన్నారు.

కొనసాగుతున్న సప్తాహం

ముధోల్: మండలంలోని చించాల గ్రామంలో ఆరు రోజులుగా అఖండ హరినామ సప్తాహం సాగుతోంది. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు హరినామ కీర్తనలు, రాత్రి ప్రవచనాలు కొనసాగుతున్నాయి. భక్తులకు నిత్యం అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం బీజేపీ నాయకులు రామారావ్‌పటేల్ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం వారిని గ్రామస్తులు సన్మానించారు.

ఆలయ వార్షికోత్సవం

పెంబి: మండలంలోని షెట్‌పల్లి గ్రామంలో కడెం వాగు ఒడ్డున ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ 13వ వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. వేదపండితులు చక్రపాణి నర్సింహచారి, సందీప్‌శర్మ, శ్రీకర్ పుణ్యాహవచనం, నరసింహుని కల్యాణం, హోమాలు జరిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

ఆలయంలో పూజలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ కాలనీలో హనుమాన్ ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టనున్నారు. ఈ మేరకు మంగళవారం గణపతి పూజ, ప్రత్యేక హోమాలు, దేవతామూర్తులకు 108 కలశాలచే మహాస్నపనం నిర్వహించారు.

ఏసీడీ చార్జీలు రద్దు చేయాలి

- సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజన్న



నిర్మల్‌లో విద్యుత్‌శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నిర్మల్‌చైన్‌గేట్: ఏసీడీ పేరుతో విద్యుత్ వినియోగదారులపై వేసే అదనపు చార్జీలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కె.రాజన్న అన్నారు. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అదనపు చార్జీల పేరిట సామాన్యుడి నడ్డి విరుస్తుందన్నారు. గతేడాది 500 యూనిట్లపైన ఉపయోగించే వారిపై ఏసీడీ చార్జీలు మోపితే ఈ ఏడాది మాత్రం 300 యూనిట్ల కంటే తక్కువ వినియోగించే వారిపై చార్జీలు మోపిందన్నారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సైతం స్వతంత్రంగా వ్యవహరించకుండా ప్రభుత్వ విధానాలకు వత్తాసు పలుకుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కట్ల లక్ష్మి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.బక్కన్న, జిల్లా కార్యదర్శి ఆర్.రామలక్ష్మణ్, కోశాధికారి ఎండీ.గాఫూర్, నాయకులు ఎస్‌డీ.మహిమూద్, రాఫ్‌ఖాన్, కిషన్, పోశెట్టి, రాజేందర్, శ్రీనివాస్, మల్లేశ్, మారుతి, లక్ష్మణ్, భీమవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: ఏసీడీ పేరుతో అదనపు విద్యుత్ చార్జీలను ప్రభుత్వం ఉపసంహరించుకోకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి నంది రామయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని విద్యుత్‌శాఖ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో వినియోగదారులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంకుశ్‌రావు, రాజన్న, ఎల్లయ్య, వర్మ, శ్రీనివాస్, లచ్చన్న, మున్వర్, సుంగు, మధు, లక్ష్మన్, శేఖర్, తదితరులు ఉన్నారు.



ఖానాపూర్‌లో ధర్నా చేస్తున్న నాయకులు

ఐక్యంగా ఉంటేనే మరింత అభివృద్ధి

- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



కుభీర్ మండలం రాంనాయక్ తండాలో పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, నాయకులు

కుభీర్: ప్రజలు ఐక్యంగా ఉంటే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. పార్డి(కె) గ్రామంలో మైస శంకర్, గౌతమ్‌కు ఒక్కొక్కరికి మంజూరైన రూ.1.50లక్షల విలువైన చెక్కులను వారి కుటుంబసభ్యులకు అందజేశారు. జామ్‌గాం గ్రామంలో రూ.1.50 లక్షలతో పనులు, సిర్పెల్లిలో రూ.రెండు లక్షలతో గ్రావెల్ రోడ్డు, కిషన్‌నాయక్ తండాలో రూ.రెండు లక్షలతో సీసీ రోడ్డుపనులు, దావుజీ నాయక్‌తండాలో రూ.20లక్షలతో పంచాయతీ భవన నిర్మాణం, రామ్‌నాయక్ తండాలో రూ.14లక్షలతో సీసీ రోడ్డు పనులు, సాయినగర్‌లో రూ.20లక్షలతో హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. సర్పంచ్‌లు గంగాధర్, ముజాయిత్‌ఖాన్, బాలాజీ, శంకర్, సునీత, షానూర్‌బేగం, ఎంపీటీసీలు హన్మాండ్లు, బిక్కు, జెడ్పీటీసీ అల్కాతాయి, బీఆర్‌ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, చవాన్ శంకర్, డీఈ సురేశ్, ఏఈ సూర్యతేజ, రాజన్న, గణేశ్, సంజయ్ పాల్గొన్నారు.

భైంసారూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి ఆశావర్కర్లు వినతిపత్రం అందించారు. మంగళవారం మండలంలోని దేగాం గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు రాధ, నంద, లక్ష్మి, శాంత తదితరులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

ముధోల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 59 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అయేషా అఫ్రోజ్‌ఖాన్ తహసీల్దార్ శ్యాంసుందర్, ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

రూ.ఐదు కోట్లతో భైంసా అభివృద్ధి

భైంసాటౌన్: భైంసా పట్టణాన్ని రూ.ఐదు కోట్లతో అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు. ఈమేరకు మంగళవారం మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎండీ జాబీర్‌అహ్మద్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. స్థానిక మీసేవా కాంప్లెక్స్ సమీపంలో రూ.50లక్షలతో బీఆర్ అంబేద్కర్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం దేవి మెడికల్ నుంచి నర్సింహానగర్‌లోని డాక్టర్స్ అసోసియేషన్ భవనం వరకు రూ.50లక్షలతో సీసీ రోడ్డు పనులు, అలాగే 8,17,20 వార్డుల్లో రూ.30లక్షలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. భైంసా పట్టణం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు రూ.5 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. వైస్‌చైర్మన్ మాట్లాడుతూ విడతల వారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. మురళీగౌడ్, పట్టణాధ్యక్షుడు ఫారూక్, కృష్ణ, ఆసిఫ్, కౌన్సిలర్లు తోట విజయ్, గౌతం పింగ్లే, దళిత సంఘం, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు ఎండిపోకుండా చూడాలి



ముధోల్‌లో నర్సరీ పరిశీలిస్తున్న డీపీవో శ్రీలత

ముధోల్: వేసవి సమీపిస్తున్న తరుణంలో మొక్కలు ఎండిపోకుండా సకాలంలో నీరు అందించాలని డీపీవో శ్రీలత అన్నారు. మండల కేంద్రంతోపాటు, విఠోలి గ్రామంలోని నర్సరీలను మంగళవారం డీపీవో పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. వారి వెంట ఎంపీవో అమీర్ ఖాన్, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని తురాటి గ్రామ పంచాయతీ ఆవరణలోని నర్సరీని మంగళవారం ఎంపీడీఓ అల్లాడి వనజ పరిశీలించారు. ఎండాకాలం సమీపిస్తున్నందున మొక్కల ఎదుగుదలకు రెండు పూటలా నీటిని అందించాలని సూచించారు. ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

లోకేశ్వరం: నర్సరీలో పెంచే మొక్కలు ఎండిపోకుండా నీరు అందించాలని ఈజీఎస్ ఏపీవో జగన్నాథ్ అన్నారు. మంగళవారం మండలంలోని మన్మద్ నర్సరీని ఏపీవో పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వారి వెంట టీఏలు శారద, రవీందర్, తదితరులు ఉన్నారు.

జీపీలకు నిధులు రావడం లేదని ఫిర్యాదు



కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న పెంబి మండల సర్పంచ్‌లు

పెంబి: కేంద్రప్రభుత్వం అందించే నిధులు తమ పంచాయతీల ఖాతాల్లో జమవడం లేదంటూ మండలంలోని 11 గ్రామాల సర్పంచ్‌లు మంగళవారం నిర్మల్‌లో కలెక్టర్ ముషరఫ్ అలీ ఫారూఖీ, అదనపు కలెక్టర్ హేమంత్ బొర్కడేకు ఫిర్యాదు చేశారు. మండలంలోని మందపల్లి, పెంబితండా, తాటిగూడ, పుల్గంపాండ్రి, షెట్‌పల్లి, జంగుగూడ, లోతర్వతండా, అంకెన, గుమ్మెన ఎంగ్లాపూర్, దోందారి, కిషునాయక్‌తండా గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం అందించే నిధులు మంజూరు కాలేదన్నారు. ఇబ్బంది పడుతున్నామని సమస్య పరిష్కరించాలని వేడుకున్నారు. అనంతరం మండలంలోని పలు కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. సర్పంచ్‌లు సుధాకర్, శ్రీను, తానాజీ, పూర్ణచందర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్



నర్సాపూర్(జి)లో అరెస్టయిన నాయకులు

లక్ష్మణచాంద: నిర్మల్ మాస్టర్‌ప్లాన్‌ను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకులు ధర్నాకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ధర్నాకు వెళ్లకుండా లక్ష్మణచాంద పోలీసులు ముందస్తుగా బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుడ్ల రంజిత్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాంపెల్లి గంగాధర్ ఉన్నారు.

సోన్ మండలంలో..

జిల్లా కేంద్రంలోని ధర్నాకు వెళ్లకుండా మంగళవారం ఉదయం సోన్ మండలంలోని బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్ మాట్లాడారు. త్యాగాలు, పోరాటాలతో తెచ్చుకున్న తెలంగాణలో నిరసన తెలుపకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. ఇందులో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్, ముత్యం, సాయన్న, నరేశ్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

సారంగాపూర్: మండలంలోని బీజేపీ నాయకులను మంగళవారం తెల్లవారుజామున పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు విలాస్ మాట్లాడుతూ నిర్మల్ మాస్టర్‌ప్లాన్‌ను వెంటనే రద్దు చేయాలని.. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన వారిలో అఖిల్, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): జిల్లా కేంద్రంలో మాస్టర్‌ప్లాన్‌కు వ్యతిరేకంగా బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన మహాధర్నాకు వెళ్లకుండా నర్సాపూర్(జి) మండల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో మండలాధ్యక్షుడు ఠాకూర్ అర్జున్‌సింగ్, జిల్లా కార్యదర్శి రాజేందర్, ప్రధాన కార్యదర్శి బొల్లి శేఖర్, బర్కుంట నరేందర్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

సన్మానం

ఖానాపూర్: ఇటీవల ఉత్తమ సూపరింటెండెంట్‌గా అవార్డు అందుకున్న పరాంకుశం నర్సింహస్వామిని మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మోహిద్, ఎంపీడీఓ మల్లేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: లక్ష్మణచాంద తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాధాకిషన్ ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని బ్యాంక్‌లో సర్పంచ్ ముత్యంరెడ్డి ఆయనను సన్మానించారు. నూతన మేనేజర్ మహేశ్వర్‌రెడ్డికి స్వాగతం పలికి సన్మానించారు. రాజేందర్‌రెడ్డి, వంశీ, అక్బర్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

కుంటాల: గణతంత్ర వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులుగా పురస్కారాలు పొందిన ఎంపీడీఓ దేవేందర్ రెడ్డి, ఎంపీఓ రహీంను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జరాంయాదవ్, వైస్ ఎంపీపీ మానిక నవీన్, ఎంపీటీసీలు సుధాకర్, మోహన్, కార్యదర్శి సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

ముధోల్: ఎంపీడీవో కార్యాలయంలో సబార్డినేటర్‌గా పని చేస్తున్న వెంకటి ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. కాగా మంగళవారం ఎంపీపీ అయేషా వారిని సత్కరించారు. వైస్ ఎంపీపీ లావణ్య రవీందర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ముధోల్: గణతంత్ర వేడుకల్లో పురస్కారం అందుకున్న ముధోల్ ఎంఈవో మైసాజీని మంగళవారం ఎంపీపీ, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఎంపీపీ అయేషా, వైస్‌ఎంపీపీ లావణ్య, మల్లారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

టోర్నీకి ఏర్పాట్లు పూర్తి

భైంసాటౌన్: భైంసాలోని పార్డి(బి) బైపాస్‌రోడ్‌లో బుధవారం నుంచి జరిగే అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నీకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు సయ్యద్ ఇర్ఫాన్ తెలిపారు.

నేడు భూమిపూజ

సారంగాపూర్: మండలంలోని ఆలూరులో నిర్మించే ఆలూరు పీఏసీఎస్ భవనం, గోదాంల నిర్మాణానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి బుధవారం భూమిపూజ చేస్తారని పీఏసీఎస్ చైర్మన్ మాణిక్‌రెడ్డి తెలిపారు.

ఏఎస్పీ కిరణ్‌ఖారెకు వీడ్కోలు



జ్ఞాపిక అందిస్తున్న కలెక్టర్, ఎస్పీ

భైంసాటౌన్: భైంసా ఏఎస్పీ కిరణ్‌ఖారె పదోన్నతిపై వెళ్తున్న నేపథ్యంలో సోమవారం రాత్రి ఆయనకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఎస్‌ఆర్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముషరఫ్ అలీ ఫారూఖీ, అదనపు కలెక్టర్ హేమంత్ బొర్కడే, ఎస్పీ సీహెచ్.ప్రవీణ్‌కుమార్‌తోపాటు డివిజన్‌పరిధిలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. అనంతరం కిరణ్‌ఖారెను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టే కాంతిలాల్‌పాటిల్ సైతం హాజరయ్యారు.

కరెంట్ కోతలపై కన్నెర్ర

- ఎగ్గాం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సిబ్బందిని బంధించిన రైతులు



సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

భైంసారూరల్: అప్రకటిత కరెంట్ కోతలను నిరసిస్తూ మంగళవారం మండలంలోని ఎగ్గాం సబ్‌స్టేషన్‌ను ఎగ్గాం, బిజ్జూర్, కోతల్‌గాం, చింతల్‌బోరి గ్రామాల రైతులు ముట్టడించారు. ఆగ్రహంతో సిబ్బందిని బంధించి తాళం వేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ త్రీఫేజ్ కరెంట్ సరఫరా కాక మొక్కజొన్న, వరి పొలాలు, నువ్వుల పంటలు ఎండుతున్నాయని వాపోయారు. రోజు ఎప్పుడు కరెంటు ఇస్తారో తెలియక జాగరణ చేస్తున్నామని అన్నారు. నిరంతరాయంగా త్రీఫేజ్ కరెంట్ ఇచ్చేవరకు కదలబోమని రైతులు తేల్చిచెప్పారు. సమాచారం అందుకున్న భైంసారూరల్ పోలీసులు అక్కడకు వచ్చి సిబ్బందిని విడిపించారు. ఉన్నతాధికారులతో చర్చించి త్రీఫేజ్ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తామనడంతో రైతులు వెనుదిరిగారు.

భగీరథ అధికారులు నిర్లక్ష్యంగా ఉండొద్దు

- ఎంపీపీ అబ్దుల్ మోహిద్
- సాదాసీదాగా ఖానాపూర్ మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ అబ్దుల్ మోహిద్

ఖానాపూర్: మిషన్ భగీరథ పథకం అమలులో అధికారులు నిర్లక్ష్యంగా ఉండకుండా ఇంటింటికీ నీరు అందించాలని ఎంపీపీ అబ్దుల్ మోహిద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తమ గ్రామాలకు తాగునీరు సరిగా రావడం లేదని.. మస్కాపూర్, సుర్జాపూర్, పాతతర్లపాడ్, గోసంపల్లె గ్రామాల ప్రజాప్రతినిధులు భగీరథ ఏఈ కృష్ణను నిలదీశారు. సమస్యలు పరిష్కరించి నీరందేలా చూస్తామని ఏఈ పేర్కొన్నారు. పీహెచ్‌సీ పరిధిలో 3,688 మందికి కంటిపరీక్షలు నిర్వహించి 402 మందికి కళ్లద్దాలు అందించామని పెంబి పీహెచ్‌సీ వైద్యాధికారి సుభాశ్ తెలిపారు. విద్యుత్ ఏఈ తిరుపతి నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో నానావస్థలు పడుతున్నామని పలువురు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు ఇష్టానుసారం వ్యవహరించకుండా ప్రజలకు జవాబుదారితనంతో ఉండాలన్నారు. జెడ్పీటీసీ రాజమణి, వైస్‌ఎంపీపీ వాల్‌సింగ్, తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీఓ మల్లేష్, ఎంపీఓ చంద్రశేఖర్, సూపరింటెండెంట్ నర్సింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

'ఇళ్లు ఇచ్చేవరకూ కొట్లాడుతాం'



కుంటాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మోహన్‌రావ్, బీజేపీ నాయకులు

కుంటాల: పేదలకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇచ్చేవరకు కొట్లాడుతామని బీజేపీ రాష్ట్ర నాయకులు భోస్లే మోహన్‌రావుపటేల్ అన్నారు. ఎన్నికల వేళ ఇళ్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్.. అధికారంలోకి వచ్చాక మాట తప్పారని విమర్శించారు. పేదలకు డబుల్ ఇళ్లు ఇవ్వాలని మంగళవారం కుంటాలలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన మహాధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్రానికి రెండు లక్షల ఇళ్లను మంజూరు చేసిందన్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్.. ప్రస్తుతం నాలుగు గంటలు కూడా ఇవ్వడం లేదన్నారు. జిల్లాలో ప్రాణహిత, చేవెళ్ల పథకంలో భాగంగా 27ప్యాకేజీ కెనాల్‌లో భూమి కోల్పోయిన రైతులకు రైతుబంధు రావడం లేదన్నారు. అనంతరం తహసీల్దార్ కలీంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకాంత్‌పటేల్, ఎంపీటీసీ కట్ట రవి, కౌన్సిలర్లు గాలి రవి, అల్లం దిలీప్, సుభాశ్‌జాదవ్, కుభీర్ రాజన్న, నరేశ్, ప్రభాకర్, సుదర్శన్‌పటేల్, గజేందర్, దేవిదాస్ పటేల్, సత్తయ్య, సాయిలు తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

నిర్మల్‌చైన్‌గేట్: తమకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలో క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ఆశవర్కర్లు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బి.సుజాత, జిల్లా అధ్యక్షులు చంద్రకళ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: తమ సమస్యలు పరిష్కరించాలని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి మంగళవారం అంగన్‌వాడీ టీచర్లు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించడంతోపాటు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న టీఏ, డీఏలను చెల్లించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి లలిత, మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: నిర్మల్ పట్టణ, రూరల్ సీఐలుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మల్లేశ్, శ్రీనివాస్ నిర్మల్‌లోని తన నివాసంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి ఉన్నారు.

'కంటివెలుగు' సద్వినియోగం చేసుకోవాలి



శిబిరం పరిశీలిస్తున్న ఎంపీడీఓ మల్లేశ్

లక్ష్మణచాంద: కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని క్యాంపు అధికారి డాక్టర్ శ్వేత పేర్కొన్నారు. మంగళవారం ఆమె లక్ష్మణచాందలో శిబిరం పరిశీలించి మాట్లాడారు. ఈనెల 19 నుంచి 31 వరకు 1,031 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 204 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశామన్నారు. మరో 198 మందికి కళ్లద్దాలు తెప్పిస్తామని వైద్యురాలు శ్వేత తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు లక్ష్మణ్, సిబ్బంది రవీందర్, యాస్మిన్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: మండలంలోని చందునాయక్ తండాలో ప్రారంభమైన కంటివెలుగు కేంద్రాన్ని మంగళవారం ఎంపీడీఓ బాలే మల్లేశ్ పరిశీలించారు. కంటి సమస్యలున్న వారు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నిమ్యానాయక్, రాములునాయక్, కార్యదర్శి అనిల్ తదితరులు ఉన్నారు.

ఘనంగా మల్లన్న పట్నాలు

ఖానాపూర్: మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో మంగళవారం మల్లన్న పట్నాల పండుగ ఘనంగా నిర్వహించారు. యాదవుల ఇలవేల్పు అయిన మల్లన్నస్వామికి పట్నాలు, పూజలు చేశారు. ఈసందర్భంగా ఒగ్గు కళాకారులు మల్లన్నస్వామి చరిత్రను ఒగ్గు కథ రూపంలో గ్రామస్తులకు వినిపించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ మల్లన్న జోగు ఎత్తే కార్యక్రమం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సల్ల మల్లేశ్, శ్రీనివాస్, మహేశ్, సాయి, రంజిత్, తదితరులు ఉన్నారు.